www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 19 మే 2023
5
చిత్తూరు



ఎస్‌వి జూపార్కు సందర్శన

ప్రజాశక్తి-తిరుపతి సిటి

వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 500 మంది ఎన్‌సిసి కెడిట్లు గురువారం తిరుపతి సమీపంలోని శ్రీవెంకటేశ్వర జంతు ప్రదర్శన శాల (ఎస్‌వి జూ పార్కు)ను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ లైఫ్ స్టయిల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అనే కార్యక్రమంలో బాగంగా ఒరిస్సా, మహారాష్ట్ర, కేరళ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన సుమారు 500 మంది ఎన్‌సిసి కెడిట్లు జూపార్కును సందర్శించారు. ఈ సందర్భంగా వారికి వివిధ అంశాలపై స్తానిక అధికారులు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను కలెక్ట్ చేయడం, సిగ్నేచర్ క్యాంపేన్, సైకిల్ క్యాంపేన్, గాజు బాటల్స్‌ను వాడడం, వెదురు చెత్త బుట్టలు ఏర్పాటు చేయడం, క్లాత్ బ్యాగ్స్‌ను వాడడం, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూన్ 5వ తేది వరకు కొనసాగుతుంది.

మహానేత సుందరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి

● జిల్లా జనరల్ బాడీ సమావేశంలో వక్తలు పిలుపు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్వాతంత్ర సమర యోధుడు, పేదల పెన్నిధి మహానేత సుందరయ్య వర్ధంతిని చిత్తూరు జిల్లాలో జయప్రదం చేయాలని చిత్తూరులో గురువారం జరిగిన జిల్లా వర్క్ షాప్‌లో వక్తలు పిలుపునిచ్చారు. ఈ వర్క్‌షాప్‌కి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, హరి కిషోర్‌లు మాట్లాడుతూ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, స్వాతంత్ర సమరయోధుడు, పుచ్చలపల్లి సుందరయ్య 1985 మే 19న కామ్రేడ్ సుందరయ్య మరణించి 38 సంవత్సరాలు గడిచినా ఆయన ఆచరించిన సిద్ధాంతం, విలువలు నేటికీ ఆదర్శప్రాయమన్నారు. సమాజంలో రోజురోజుకు మార్పులు జరుగుతున్నా ప్రస్తుత పరిస్థితుల్లో సుందరయ్య చేసిన త్యాగాలు, ఆయన ఆచరించిన విలువలు బావితరాలు ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య 1930లో తన 17వ ఏట ఉన్నత పాఠశాల రోజుల్లోనే గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారన్నారు. సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో, ఉప్పు సత్యాగ్రహంలో, సహాయ నిరాకరణ ఉద్యమంలోనూ పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులతో పరిచయం అయ్యాక వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషిచేశారని, అమీర్ హైదర్‌ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. అమీర్ హైదరాఖాన్ అరెస్టు తర్వాత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను కామ్రేడ్ పి.సుందరయ్య తీసుకున్నారని తెలిపారు. బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు 1939 నుండి 42 వరకు నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపారని, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లేవారన్నారు. చారిత్రక ఆదర్శాలకు, విలువలకు సుందరయ్యగారు నిలువుటద్దంగా నిలిచారన్నారు. నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు, రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నాయని అన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, ఆహార భద్రత, పర్యావరణం, పంచవర్ష ప్రణాళికలు, భిన్నత్వంలో ఏకత్వం వంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారన్నారు. ఇవన్నీ మన దేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. మేథోపరమైన స్వేచ్ఛ, శాస్త్రీయదకృథాన్ని పెంపొందించడంతో సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించేందుకు విద్య దోహదపడాలన్నారు. రాజ్యాంగ విలువలను వ్యాపింపచేసేలా విద్యా వ్యవస్థ వుండాలని, దీనిని కాపాడేందుకు గతంలో సుందరయ్య చేసిన పోరాటాలను మనం గమనంలో ఉంచుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సురేంద్రన్, ప్రసాద్, దివ్య, ఓబులురాజు, గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, పి.చైతన్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

పకడ్బందీగా నిర్వహించాలి: డిఆర్‌ఒ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్‌ఒ ఎన్.రాజశేఖర్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయం లోని డిఆర్‌ఒ ఛాంబర్ నందు ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా ఈ నెల 25 నుంచి జూన్ 3 వ తేదీ వరకు రాత పరీక్షలు, జూన్ 5 నుంచి 9 వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 సెంటర్లలో 11,788 మంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు, 6,359 మంది రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం 18,146 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందులో 15,821 మంది జనరల్, 2,326 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రెండు సెషన్లలో ఉ.9.00 నుంచి మ 12.00 గం.ల వరకు మొదటి సంవత్సరం, మ.2.30 నుంచి సా.5.30 గం.ల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పరీక్షల నిర్వహణలో భాగంగా రెవిన్యూ అధికారులు ఫ్లైయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు, పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ షాపులను పరీక్ష సమయంలో మూసి ఉంచేలా చూడాలని, పోలీస్ శాఖ అధికారులు సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రానికి చేర్చే సమయంలో బందోబస్తు ఏర్పాట్లను చూడాలని, విద్యా శాఖ అధికారులు ఇన్విజిలేటర్స్ ఏర్పాటు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు చూసుకోవాలని, ఎపిఎస్‌ఆర్‌టిసి అధికారులు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా బస్సులను నడపాలని, వైద్య శాఖ ఎఎన్‌ఎం లను నియమించి పరీక్షా కేంద్రాల్లో అవసరమైన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్‌శాఖ అధికారులు పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, మునిసిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య పనులను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఐఒ రమేష్ బాబు, డిఇఒ విజయేంద్ర రావ్, డిఇసి మెంబర్ గురుమూర్తి, సంబంధింత శాఖల అధికారులు పాల్గొన్నారు.


సప్లమెంటరీ పరీక్షలపై అధికార్లతో సమీక్షిస్తున్న డిఆర్‌ఒ రాజశేఖర్

నేడు వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఈ నెల 19 న వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని చిత్తూరు నాగయ్య కళా క్షేత్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా మూడో ఏడాది వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పనిచేస్తున్న వాలంటీర్లను సత్కరించి నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. వాలంటీర్లకు వందనం పేరుతో శుక్రవారం జిల్లా స్థాయిలో కార్యక్రమానికి పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమానికి డిప్యూటీ సీఎం కె.నారాయణ స్వామి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర స్త్రీ, శిశ, వికలాంగుల, వయోవద్ధుల శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్, రాష్ట్ర అటవీ విద్యుత్ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజనాభివద్ధి శాఖ మంత్రి ఆర్.కె.రోజా, రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎన్.రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, తదితర ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. జిల్లాలో సేవామిత్రకు 8195, సేవారత్నకు 182, సేవావజ్రకు 31 మొత్తం 8408 మంది సత్కారాలకు ఎంపికయ్యారు.

24 లోపు ఓటరు అబ్జెక్షన్లను పూర్తి చేయండి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఓటరుగా నమోదు చేసుకున్న వారి అబ్జెక్షన్లను, క్లెయిమ్స్, ఈ నెల 24వ తేదీ లోపు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం విజయవాడ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించగా చిత్తూరు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, డిఆర్‌ఒ ఎన్.రాజశేఖర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, భారత ఎన్నికలసంఘం నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు అనుసరించాలని, ఇఆర్‌ఒ నెట్ 2.0 పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకున్న వారి క్లైయిమ్స్‌లు, అభ్యంతరాలను ఈనెల 24వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పుల్లో భాగంగా చేరికలు, తొలగింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎపిక్ కార్డులను ఓటర్లకు అందజేయాలన్నారు. జిల్లాలో 2023 జనవరి 6 తుది ఓటర్ల జాబితా ప్రచురణ తరువాత నుంచి మార్చి 31 వరకు ఏడు నియోజక వర్గాల పరిధిలో ఫారం-6 కింద 7,889, ఫారం-7 కింద (తొలగింపు) 11,317 క్లైయిమ్స్‌లు అందాయని, 35,067 ఎపిక్ కార్డులు జనరేట్ కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

మహిళలు సూక్ష్మ వ్యాపార వేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్వయం సహాయక సంఘాల నుంచి మహిళా సూక్ష్మ వ్యాపార వేత్తలుగా అభివద్ధి చెందాలని డిఆర్‌డిఎ పిడి తులసి అన్నారు. గురువారం డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో మహిళా సూక్ష్మ వ్యాపార రుణ అనుసంధానం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ పిడి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల నుంచి మహిళా సూక్ష్మ వ్యాపార వేత్తలుగా అభివద్ధి పొందుటకు గాను, బ్యాంకుల నుంచి రూ.10 లక్షల వరకు వ్యక్తిగత మైక్రో ఎంటర్ ప్రైజ్ రుణాలను పొందడంపై రెండు రోజులు 18, 19వ తేదీన మండల ఎపిఎం, సిసి లకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్‌హెచ్‌జి సభ్యులలో వ్యక్తిగత మైక్రో ఎంటర్‌ప్రైజ్ రుణాలపై అవగాహన కల్పించడం, పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడం వ్యక్తిగత మైక్రో ఎంటర్ ప్రైజ్ రుణాలకు ఆసక్తి గల మహిళా సూక్ష్మ వ్యాపార వేత్తలను గుర్తించడం, గుర్తించబడిన / స్తోమత గల వ్యవస్తాపకులకు తగిన రుణ సదుపాయం కల్పించే సంస్థలను గుర్తించడం వ్యాపారాల సందర్శనల ద్వారా మహిళా సూక్ష్మ వ్యాపార వేత్తలతో చర్చల ద్వారా మైక్రో ఎంటర్‌ప్రైజ్ లోన్ అప్లికేషన్ కోసం డేటాను సమాచారం సేకరించడం, రుణ వితరణలో మద్దతు, మైక్రో ఎంటర్‌ప్రైజ్ పంపిణీ, అవసరమైన శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దశలో ఉదయాన్నే యాప్‌లో ఇన్‌పుట్ డేటాలో పొందుపరచాలన్నారు. ఈ శిక్షణా కార్య క్రమానికి ఎల్‌డిఎం శేషగిరిరావు, ఎస్‌బిఐ ఆర్‌ఎం, ఎడి డిఐసి, జిఎం డిసిసిబి, ఎస్‌జిబి చీఫ్ మేనేజరు, డిపిఎంలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి తులసి

హోంగార్డు కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి-తిరుపతి సిటి: విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు హోంగార్డు కుటుంబ సభ్యులకు తమ సహచర సిబ్బంది చేయూతలో భాగంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కక్కరికి 5 లక్షల చొప్పున, మొత్తం 25 లక్షల రూపాయలు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి చేతులు మీదుగా అందించారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డ్స్‌ల కుటుంబ సభ్యులకు ఒక్కరోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా అందించి, తోటి హోంగార్డులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారన్నారు. మంచి మనసుతో మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన హోంగార్డ్స్ అందరికీ కతజ్ఞతలు తెలియజేశారు. తన నుండి ఎలాంటి సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తన పరిధిలో ఉన్న ఎటువంటి సహాయమైనా హోంగార్డ్ సంక్షేమంలో భాగంగా తప్పకుండా అందిస్తానని అన్నారు. అకాల మరణం చెందిన ఐదు మంది హోంగార్డుల కుటుంబాలలో ముగ్గురికి ఇప్పటికే కారుణ్య నియామకాల ప్రక్రియ ప్రకారం హోంగార్డు ఉద్యోగాన్ని ఇచ్చామని, మిగిలిన ఇద్దరి కుటుంబ సభ్యులకు కూడా సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించి, త్వరితగతిన వారికి న్యాయం చేస్తానని తెలిపారు. ఇటీవల కాలంలో విధినిర్వహణలో చనిపోయిన ఐదు మంది హోంగార్డుల కుటుంబ సభ్యులైన 1. పి.మంజుల వారి కుమార్తె విష్ణుప్రియ, 2. బి.సత్యం సతీమణి మాలతి, 3. యస్.విజయ్ కుమార్ సతీమణి వరలక్ష్మి, 4. గోవింద రెడ్డి సతీమణి నిర్మల, 5. మురగేషణ్ తల్లి నాగరత్నమ్మకి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి అడ్మిన్ వెంకట్రావు, హోంగార్డ్ డి.యస్.పి డి.లక్ష్మణ్ కుమార్, ఏ.ఆర్ డి.యస్.పి చంద్ర శేఖర్, హోంగార్డ్స్ ఆర్.ఐ శ్రీనివాసులు, బాధిత హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

గృహ నిర్మాణంలో స్టేజ్ కన్వర్షన్

కచ్చితంగా జరగాలి: కలెక్టర్


గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న గహాలలో స్టేజ్ కన్వర్షన్ కచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గహ నిర్మాణ శాఖ పురోగతిపై ఎంపీడీఓలు, హౌసింగ్ డీఈ, ఏఈ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు కార్యక్రమం పురోగతిలో జిల్లా మెరుగైన స్థానంలో కలదన్నారు. సామూహిక గహప్రవేశాల నాటికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కషి చేయాలన్నారు. దీనితోపాటు బిబిఎల్ నుంచి బిఎల్‌కు, బిఎల్ నుంచి ఆర్‌ఎల్‌కు ఇలా స్టేజ్ కన్వర్షన్ కచ్చితంగా జరగాలన్నారు. గహాల పురోగతికి సంబంధించి ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే దిశగా ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవడంతో పాటు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు వారి పరిధిలో వారి లక్ష్యాన్ని పూర్తి చేసేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ పద్మనాభం, వర్చువల్ విధానంలో ఎంపీడీఓలు హౌసింగ్ డీఈ, ఏఈ లు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ దుర్మరణం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఐరాల మండలం బెస్తపల్లికి చెందిన పురుషోత్తం అనే కానిస్టేబు ల్ గురువారం చిత్తూరు గాంధీ సర్కిల్ సిపిఆర్ కళాశాల వద్ద విధి నిర్వహణలో ఉండగా గుండెపోటు రావడంతో స్థానికులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరచిం చారు. చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు పురుషోత్తంకు వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కానిస్టేబుల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు. కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస మూర్తి ప్రగాఢ సానుబూతి తెలిపారు. విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని పోలీస్‌శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు.

భూస్వాములకు పేదల ఇంటిపట్టాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇండియన్ ముస్లీం లీగ్ పార్టీ నాయకులు రెహమాన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జీడీ నెల్లూరు మండలం వరత్తూరు పంచాయతీ కాలేపల్లి ఎస్టి కాలనీ లే అవుట్‌లో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలు భూస్వాముల పాలైందని ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ అధ్యక్షులు రెహమాన్ ఆరోపించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలేపల్లి ఎస్టీ కాలనీలో గతంలో 72 మంది పేదలకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు. అయితే అప్పట్లో ఓ నాయకుడు పేదలకు ఇల్లు నిర్మిస్తామని చెప్పి పట్టాలు తీసుకున్నారని, అయితే ఇల్లు మాత్రం నిర్మించలేదన్నారు. దీనిపై బాధితులు అనేకసార్లు ఫిర్యాదు చేసినా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. తాజాగా సచివాలయ సిబ్బంది పలువురు పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చినా స్థలాలు చూపించడం లేదని వాపోయారు. ఆ లేఅవుట్‌లో పట్టాలు పొందిన వారి వివరాలు ఇవ్వాలని, సమాచార హక్కు చట్టంతో అనేక సార్లు అర్జీలు సమర్పించినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కాలేపల్లి ఎస్టి కాలనీ లేఔట్‌లో సర్వే చేయించి.. అర్హులైన పేదలకు పట్టాలు అందేలా చూడాలని విన్నవించారు. ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

రీ సైక్లింగ్‌కు ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివద్ధి, గహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మేరీ లైఫ్-మేరా స్వచ్ఛ షహర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నగరంలోని స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్స్, స్కూల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులతో కమిషనర్ హరిత ఐఏఎస్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో తన జీవితం, తన పట్టణం పర్యావరణం కోసం జీవన విధానంలో భాగంగా లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రారంభించడం జరిగిందని, ఇందులో స్వచ్ఛ భారత్ మిషన్ వారు చేపట్టిన ఆర్.ఆర్.ఆర్, రెడ్యూస్ - రీసైకిల్ - రీయూజ్ ప్రక్రియకు ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఉపయోగపడే పాత దుస్తులు, బొమ్మలు, ప్లాస్టిక్, ఇతర వస్తువులను పెద్ద ఎత్తున సేకరించనున్నట్లు తెలిపారు. పాత వస్తువుల సేకరణ కోసం తిరుపతి నగరంలోని ముఖ్యప్రాంతాల్లో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. స్థానికంగా ఉండే ప్రజలు, సంస్థలు చైతన్యవంతులై తమ వద్ద నిరుపయోగంగా ఉండి రీసైక్లింగ్‌కు ఉపయోగపడే వస్తువులను ఆయా కేంద్రాలలో అందజేయాలన్నారు. కరకంబాడి రోడ్ ట్రాన్స్‌పర్ స్టేషన్, బాలాజీకాలని ట్రాన్స్‌పర్ స్టేషన్, అన్నమయ్య సర్కిల్, ఫిష్ మార్కెట్ వెనకాల సచివాలయం, శ్రీనివాసం ప్రక్కన, ఇందిరామైదానం వద్ద ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల్లో ప్రజలు తమకు ఉపయోగపడని వస్తువులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి పాల్గొన్నారు.



రోడ్లపై చెత్త వేస్తే జరిమానా : కమిషనర్

నగరంలో ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. గురువారం తెల్లవారు జామున నగరపాలక సంస్థ పరిధిలోని 7, 8, 9 వార్డులకు సంబంధించిన మస్టర్ గది వద్ద హాజరు నమోదు పట్టికను పరిశీలించారు. అలాగే వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే 37 వ వార్డులోని గిరిపురం లో పర్యటించి తాగునీరు సకాలంలో వస్తున్నాయా, చెత్త బండి ఎన్ని గంటలకు వస్తోందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడైనా రోడ్లపై చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెత్త వేస్తున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై కటిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులు అందరూ తప్పక హాజరు నమోదు చేయాలన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బస్వా గీత, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, డి.ఈ.లు గోమతి, రవీంద్రా రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, టి.పి.ఎస్. శారదాంబ, తదితరులు ఉన్నారు.

నాడు- నేడు పనుల్లో నాణ్యత పాటించండి : కమిషనర్

నాడు- నేడు లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనుల్లో నాణ్యత పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. పట్నూలు వీధిలో గల ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివద్ధి పనులను గురువారం కమిషనర్ పరిశీలించారు. నాడు నేడు లో చేస్తున్న అభివద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్నూల్ వీధిలోని కూరగాయల మార్కెట్ ను పరిశీలించి పారిశుద్ధ్య పనులు మెరుగ్గా జరిగేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బశ్వా గీత, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, డిఈలు గోమతి, రవీంద్రా రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, టి.పి.ఎస్ శారదాంబ ఉన్నారు.

పెద్దిరెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలి

టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి డిమాండ్



ప్రజాశక్తి-పుంగనూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యా వరణ నియమాలు ఉల్లంఘించి మూడు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టిన డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పుంగనూరు నియోజకవర్గ పరిశీలకుడు ఎన్‌బి సుధాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పుంగనూరు నియోజక వర్గంలోని అవులపల్లి, నేతి గుంట పల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గంలో చేపట్టిన రిజ ర్వాయర్ల పనుల్లో పర్యావరణ ఉల్లంఘునకు సుప్రీంకోర్టు బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.25 కోట్ల జరిమానా విధించిందని చెప్పారు. ఈ సొమ్మును ఎనిమిది వారాల్లో కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబి) జమ చేయా లని ఆదేశించిందని తెలిపారు. ఈ మూడు రిజర్వాయర్ల పనుల్లో అతిక్రమణలు, పర్యావరణ ఉల్లంఘనలపై గుత్తా గుణశేఖర్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) చెన్నై బెంచిని ఆశ్రయించారని చెప్పారు. పిటిషన్ విచారించిన ఎన్జీటీ రాష్ట్ర జలవనరుల శాఖకు రూ.100 కోట్ల జరిమానా విధించడంతో పాటు పనులు నిలిపివేయాలని ఈ నెల 11న ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిందని, బుధవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు జరిమానాను రూ.25 కోట్లకు సవరించిందని తెలిపారు. అయితే పనుల నిలిపివేతపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. ఈ నేపథ్యంలో తన స్వార్థం కోసం ప్రభుత్వాన్ని, అధికారులను పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తప్పుదారి పట్టించారని స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆయా శాఖల మంత్రి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణా రెడ్డి వివరణ ఇవ్వాలని సుధాకర్ రెడ్డి కోరారు.

జిడి నెల్లూరు టిడిపి టిక్కెట్టుపై అపోహలు వద్దు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జిడి నెల్లూరు నియోజకవర్గం టిడిపి టిక్కెట్టుపై సోషియల్ మీడియా, కొన్ని పత్రికల్లో వచ్చే వార్తలు కేవలం ఊహాగానాలు తప్ప అందులో వాస్తవాలు లేవని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ బి సుధాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంత మంది అత్యుత్సాహంతో అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్టు కథనాలు సష్టిస్తున్నారన్నారు. టిడిపి విలువలు, క్రమశిక్షణ గల పార్టీ అన్నారు. డబ్బు ఇచ్చిన వారికి టిక్కెట్టు ఇచ్చే సంస్కృతి టిడిపికి లేదని, విశ్వసనీయత, సేవాగుణం, ప్రజల్లో పలుకుబడి, పోరాటపటిమ లాంటి అంశాల ఆధారంగా అధిష్టానం అభ్యర్థులను ఎంపిక చేస్తుందని చెప్పారు.

సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ రగడ



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల అభివద్ధి కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రహ్మణ్యం సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో టిడిపికి చెందిన ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, లింగాపురం రుద్రమూర్తి నాయుడు, శివాడి, కెళవాతి సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం స్థానిక పోలీసులతో బయటకు పంపించే ప్రయత్నం చేయగా, ఎంపీపీ రెడ్డప్ప ఫోరం మెజార్టీతో వీరప్పన్ ఎంపిటిసి సుబ్రహ్మణ్యం సస్పెండ్ చేస్తున్నట్లు సమావేశంలో తెలియజేశారు. సుబ్రహ్మణ్యం వివరాల మేరకు మండల అభివద్ధి అధికారి పంపిన మండల సర్వసభ్య సమావేశం సర్క్యులర్‌లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేరు లేదని అధికారులను నిలదీసినట్లు, అలాగే అమ్మరాజు పల్లి సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలోనూ ప్రోటో కాల్ పాటించలేదని ఎంపీడీఓ తీరుపై మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎంపీటీసీ నిలదీసినట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న అధికారులను ప్రశ్నించే ప్రజాప్రతినిధులకు జరిగే న్యాయం ఇదేనా అంటూ అసహనం వ్యక్తం చేసి ఎంపీడీఓ శ్రీనివాస్ విశ్వనాథ్ వ్యవహరించిన తీరు పట్ల జడ్పీ సీఈఓకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని వైఎస్సార్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి, జిల్లా, స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా జిల్లా జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు కపాలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమం మండల జడ్పిటిసి సభ్యులు సుకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధి చెందిందంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాకే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ రాష్ట్ర గృహ సారథుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు, డిగ్రీ కళాశాల ఛైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి, కార్వేటినగరం ఎంపీపీ లత బాలాజీ, వెదురుకుప్పం ఎంపీటీసీ రాధిక పురంధర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు




ప్రజాశక్తి-శాంతిపురం: ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వినోదాన్ని పంచుతూ చదవడం నాకిష్టం కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శాంతిపురం మండల శాఖ గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు ఆటల పోటీలు, ఎస్సే రైటింగ్, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్, ఈజీ ఛైర్ తదితర కార్యక్రమాలతో వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో మండల శాఖ గ్రంథాలయ అధికారిణి సుభాషిణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా సంఘసంస్కర్తకు సత్కారం



ప్రజాశక్తి-పెద్దపంజాణి: సామాజిక సేవా సంఘసంస్కర్త, రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ సెల్ అధ్యక్షులు ఎస్.అంజప్పను నేషనల్ హ్యూమన్ రైట్స్, వే ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో గురువారం ఘనంగా సన్మానించారు. పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా సామాజిక సేవలో పాల్గొని సేవలందిస్తున్నవారిని గుర్తించి అశ్వం అవార్డుల ప్రదానోత్సవం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన రాష్ట్ర హ్యూమన్ రైట్స్ సెల్ అధ్యక్షులు ఆంజప్ప కు అశ్వం అవార్డు ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు, గాయకుడు గజల్ శ్రీనివాస్, చేతుల మీదుగా అందుకున్నట్లు అవార్డు గ్రహీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం అంజప్ప లైఫ్ సొసైటీ వ్యవస్థాపకులు వినయ్ కుమార్, ఎన్‌సిఆర్‌సి రాష్ట్ర కో ఆర్డినేటర్ పి. ఆనంద రావు, ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రావణి, తిరుపతి జిల్లా కార్యదర్శి ఎ.అశోక్ కుమార్ ఆయన్ను అభినందించారు.

పేకాట స్థావరాలపై దాడులు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి అడవి ప్రాంతంలో పేకాట స్థావరాలపై ఎస్సై లోకేష్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గురువారం అందిన రహస్య సమాచారం మేరకు అక్కడికి వెళ్లి దాడులు నిర్వహించగా అందులో మొత్తం రూ.1,11,380 లు స్వాధీనం చేసుకున్నట్లు, వారి దగ్గర నుంచి 9 సెల్‌ఫోన్లు, నాలుగు మోటర్ సైకిల్, ఏడు మంది ముద్దాయిలని అదుపులోకి తీసుకోవడం జరిగిందని వెదురుకుప్పం ఎస్‌ఐ లోకేష్ తెలిపారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిడిపి, జనసేన కలయికను జీర్ణించుకోలేని సీఎం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని గొడుగుచింత పంచాయతీలో గురువారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మాజీ ఎంపీటీసీ, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి, వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పి.మోహన్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తు ఉంటుందని సమాచారంతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుంది. రాష్ట్రంలో టిడిపితో కలిసి నడిచేందుకు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని సంతోషిస్తూ స్వాగతిస్తున్నాం. ఈ పొత్తును జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జ్ శ్రీరాములురెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు, నాయకులు పి.జయచంద్రారెడ్డి, వెంకటేష్ నాయుడు, దాము, వర్మ, పాపయ నాయుడు, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై ఊరేగిన వేణు గోపాలుడు



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలోని వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వరోజు గురువారం ఉదయం హనుమంత వాహనంపై, రాత్రి గజవాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తు లను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాట ప్రదర్శనలు, భక్తజనుల గోవిందనామస్మరం, మంగళ వాయిద్యాలు, వేద ఘోష నడుమ వాహన సేవలు అంగరంగ వైభవంగా సాగాయి. వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి వైఖానస ఆగమ శాస్త్రోకంగా తోమా, అర్చన, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, మొదటి గంట, బలి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు హనుమంతవాహనంపై కొలువుదీరి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి వేదపండితులు ఆలయంలో వేదమంత్రాలతో వసంతోత్సవం, ఆస్థానం నిర్వహించి పసుపు, చందనం, వం టి సుగంధ ద్రవ్యాలను చల్లారు. అనంతరం స్వామివార్లను మాడవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు. అనంతరం ఆలయంలో శుద్ధి, తోమాల, రాత్రి గంట చేపట్టారు. అదే విధంగా సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల నడుమ పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పాలతో సుందరంగా అలంక రించి ఆలయ ఆవరణంలో వేద పండితులు వేదమంత్రాల నడుమ ఊంజల్ సేవా కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిర్ వారు నిర్వహించిన సంగీత కచ్చేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారికి వివిధ రకాలైన భక్తి గీతాలు భక్తులను ఎంత గానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ మోహన్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, కంకణ భట్టాచార్యులు గోపాలచారి, దశరథి, కిరణ్ భట్టచార్యులు, టిటిడి ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వజ్రా అవార్డుకు ఎంపికైన వాలంటీరు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని తగ్గువారిపల్లి సచివాలయం వాలంటీర్ అరుణ కుమారి మండలం తరపున వాలంటీర్లకు ఇస్తున్న ప్రోత్సాహకమైన వజ్రాకు ఎంపికైనట్టు ఎంపీడీవో హరి ప్రసాద్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్టు, గ్రామంలో వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలియజేసి ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చే విధంగా చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని, ఈ వ్యవస్థలో సక్రమంగా విధులు చేపట్టిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్టు తెలిపారు. అవార్డుకు ఎంపికైన వాలంటీర్ అరుణ కుమారిని పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, పలువురు వాలంటీర్లు అభినందించారు.

లక్ష్మీ విలాసపురం రోడ్డు మరమ్మతు చేయండి



ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని శ్రీహరిపురం గ్రామం రోడ్డు మరమ్మతు చర్యలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంవత్సరాల తరబడి రోడ్డు మరమ్మతుకు నోచుకోకపోవడంతో నడవడానికి సైతం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు జరిగిపోవడంతో రోడ్లు ప్రయాణించడానికి వీలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అధికారులు స్పందించి మరమత్తు చర్యలు నిర్వహించాలని కోరుతున్నారు.

ఎంపీడీఓగా ప్రసాద్



ప్రజాశక్తి-విజయపురం: ఎంపీడీఓగా ప్రసాద్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు జడ్పీ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తూ ఆయన విజయపురం పూర్తి అదనపు బాధ్యతలతో ఎంపీడీఓగా విధులు నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివద్ధికి కృషి చేస్తామన్నారు.

అమ్మవారి సేవలో గాలి భాను



ప్రజాశక్తి-నగరి: రూరల్ మండలంలోని క్రిష్ణరామాపురంలో గురువారం జరిగిన జాతర మహోత్సవంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గురువారం పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదం అందజేశారు.

భక్తవత్సలం నాయుడుకి నివాళులు



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పెద్దకాల్వ గ్రామంలోని మాజీ సర్పంచ్ భక్తవత్సలం నాయుడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ మూడు రోజుల క్రితం మృతిచెందాడు. ఆయన కుమార్తె అమెరికాలో ఉండటంతో గురువారం దహన క్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి, బాలగంగనపల్లె మాజీ సర్పంచ్ దేవరాజులు, నేతలు దీపక్ నాయుడు, సునీల్ నాయుడు, సురేందర్ రెడ్డి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



ప్రజాశక్తి-నగరి: నిండ్ర మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు పనిచేయు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని, సంవత్సరానికి పనిదినాలను 200 రోజులకు పెంచాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐవైఎఫ్ నగరి నియోజకవర్గ కార్యదర్శి విజయ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. గురువారం నిండ్ర మండలంలోని అగరంపేట, ఓరూరు పేట గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో పేదలకు వరంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య విమర్శించారు. ఈ సందర్భంగా కోదండయ్య మాట్లాడుతూ పని చేస్తున్న ప్రాంతాలలో నీటి సౌకర్యం, గునపం, రోజుకు గతంలో ఇచ్చే విధంగా డబ్బులు ఇవ్వాలని, మెడికల్ కిట్, నీడకు టెంటులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఎదిరించి చట్టాన్ని కాపాడుకోవడానికి పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలపై అధికారుల దష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, నియోజకవర్గ కార్యదర్శి విజయకుమార్, నిండ్ర ఎఐటియుసి నాయకులు సుధాకర్, గిరి, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్



ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలో సెల్‌ఫోన్ దొంగతనాలు చేసే ముగ్గురిని అరెస్టు చేసినట్లు పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పలమనేరు టౌన్ జండా మఠానికి చెందిన బలరాం కుమారుడు సూరిబాబు, పాతపేట లక్ష్మీ నగర్ కాలనీ చెందిన మణి కుమారుడు యశ్వంత్ సాయి, అదే ప్రాంతానికి చెందిన హైదర్ వలీ కుమారుడు యూసఫ్, ముగ్గురూ కలిసి కొంతకాలంగా వివిధ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు దొంగతనం చేస్తున్నట్లు సమాచారం ఉందని వివరించారు. ఈనెల 14వ తేదీ పట్టణంలో గంగమ్మ జాతర సందర్భంగా సెల్‌ఫోన్ల దొంగతనం జరిగిందని కొంతమంది బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై సుబ్బారెడ్డి, క్రైమ్ సిబ్బందిని టీంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఇంతకు మునుపు సెల్‌ఫోన్ దొంగతనం కేసులో పట్టుబడిన బలరాం కుమారుడు సూరిబాబు ఇంట్లో తనిఖీ చేయగా ఇంట్లో 108 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటి విలువ రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. వీరు ముగ్గురు బంగారుపాళ్యం, సోమల, బైరెడ్డిపల్లి, చౌడేపల్లి, పుత్తూరు, తిరుపతి, నెల్లూరు, కడప, క్రిష్ణగిరి, ధర్మపురి, కంచి, చెన్నై తదితర ప్రాంతాల్లో దొంగతనాలు చేసినట్లుగా విచారణలో ఒప్పుకున్నారన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏఎస్‌ఐలు దేవరాజు రెడ్డి, శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, వేణుగోపాల్, అల్లావుద్దీన్, ప్రకాష్ నాయుడు, అశోక్, బాలాజీ, శశిధర్ లకు రివార్డ్ అందించడానికి ఎస్పీకి సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. ఈ కేసును చేధించిన కింది స్థాయి సిబ్బందికి డీఎస్పీ కతజ్ఞతలు తెలిపారు.

ఎంపీటీసీ మురగయ్యకు మాతృవియోగం



ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి ఎంపీటీసీ సభ్యుడు మురగయ్య తల్లి ఎం.అంకమ్మ (80) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. సమాచారం అందుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి గ్రామానికి వెళ్లి అంకమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యుడిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి అంకమ్మ కుటుంబం పని చేసిందని, అందుకే ఆయన కుమారుడు మురగయ్య ఎంపీటీసీగా ఎంపిక కావడం జరిగిందన్నారు. అనంతరం మురగయ్యకు నేనున్నాని మంత్రి భరోసా కల్పించారు. అలాగే ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, జేజేలు రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ నల్లరాజు మృతి



ప్రజాశక్తి-నగరి: నగరి మండల మాజీ వైస్ ఎంపీపీ, గుండ్రాజు కుప్పం మాజీ సర్పంచ్ డి.వెంకటచలపతి రాజు (నల్లరాజు) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ నల్లరాజు భౌతికకాయం సందర్శించి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ తన తండ్రి, మాజీమంత్రి ముద్దుకష్ణమ నాయుడుకి అత్యంత ఆత్మీయులు, నాకు వ్యక్తిగతంగా శ్రేయోభిలాషి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నలరాజు మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు.

ఈతకెళ్లి వాలంటీర్..

ప్రజాశక్తి-వి.కోట: ఈతకెళ్లి వాలంటీర్ మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. గోనుమాకులపల్లి గ్రామ పంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (37) అదే గ్రామ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు. వి.కోట పట్టణం అంబేద్కర్ నగర్‌లో వివాహం చేసుకుని అక్కడే గతంలో జిరాక్స్ కేంద్రం నడుపుతూ వుండేవాడు. ఈ క్రమంలో స్నేహితులతో కలిసి బసాపురంలోని వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లి నీళ్లలోకి దూకి పైకి రాకపోవడంతో స్నేహితులు బంధువులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన బావి వద్దకు చేరుకున్న కు టుంబీకులు పాతాళ భేరి సాయంతో గాలించి సుబ్ర హ్మణ్యంను బయటకు తీశారు. అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరుకు తరలించారు. మతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సి ఐ ప్రసాద్ బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వంతెన పైనుంచి పడి వృద్ధుడు...

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రమాదవశాత్తు వంతెన పైనుంచి పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని ఊటువంక గ్రామం ఎక్స్‌ప్రెస్ హైవే వద్ద చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర ఇచ్చిన సమాచారం ప్రకారం బంగారుపాళ్యం మండలం నల్లంగాడు గ్రామానికి చెందిన దొరస్వామి కుమారుడు ప్రసాద్ బాబు (55) బుధవారం రాత్రి అత్తగారిల్లు ఊటువంక గ్రామానికి వెళ్ళాడు. గురువారం ఉదయం సమీపంలోని ఎక్స్‌ప్రెస్ హైవే పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు వంతెన పైనుంచి పడి మృతి చెందాడు. శవ పరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి...

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని కొళత్తూరు గ్రామానికి చెందిన కష్ణప్ప కుమారుడు మునిరాజ (45) కుటుంబ కలహాలతో అనుమానాస్పద స్థితిలో చెట్టుకి ఉరివేసు కుని మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీనివాసులు వివరాల మేరకు.. మునిరాజకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య మునివెంకటమ్మ, ఆమె కొడుకు మోహన్, పెళ్ళైన సంవత్సరంలోనే వేరుగా ఉన్నారు. కొళత్తూరు గ్రామానికి చెందిన మరొకరిని పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు ఒక కుమారుడు మల్లికార్జున జన్మించాడు. బుధవారం రాత్రి తాగిన మైకంలో ఇంటికి వచ్చి ద్విచక్ర వాహనం విషయంలో గొడవపడి బయటకు వెళ్లినట్టు, తెల్లవారే సరికి తను కట్టుకున్న లుంగీతోనే ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెంది నట్లు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.